జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, ఏప్రిల్ 4 2024 పేజీలు : 08

# జగిత్యాలలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తా



**గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం**

**నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**బీడి టేకేదార్ల సమస్యలు పరిష్కారం అవుతాయి**

జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో బీడి కార్మికులు టేకేదార్లు కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి హాజరయ్యారు. పలువురు టేకేదార్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీడి టేకేదార్లు మాట్లాడుతూ సైనికుల్లా పని చేసి ఎంపీగా గెలిపిస్తం బీడీ కార్మికుల వేతనం పెంచాలని బీడిలు చేసే కార్మికులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడినా గిట్టుబాటు కావడం లేదని నెలంతా చేసిన కష్టం ఆస్పత్రుల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది మిగతా 2లో..

# పుట్టిన రోజే మరణం

**బావిలో శవమైన అభిలాష్**

**మొండెం దొరికిన నెలకు..పుర్రె లభ్యం**

కరీంనగర్, ప్రజాజ్యోతి బ్యూరో: ఇటీవల నగర శివారు లో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న అభిలాష్ అనుమానస్పద మరణం రోజు రోజుకు కొత్త దారి తీస్తుంది. అభిలాష్ 'ది ఆత్మ హత్య?.. హత్య? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. అభిలాష్ మార్చ్ ఒకటి తేదిన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు. ఆ రాత్రి 11 గంటల 40 నిమిషాలకు కళాశాల నుంచి బయటకు వెళ్ళాడు. తిరిగి రాలేదు. రాత్రి వెళ్ళిన అభిలాష్ మొండెం గత నెల 26వ తేదీన ఇంజనీరింగ్ కళాశాలకి సమీపంలోని వ్యవసాయ బావిలో లభ్యమయింది తల లేదు. మొండెం దొరికింది. తల కోసం వారం రోజులు శ్రమించారు. ఎంత తీసిన బావిలో నీళ్ళు తగ్గలేదు. ఇక మా వల్ల కాదు. అని చేతులు దులుపు కున్నారు. అభిలాష్ది మిగతా 2లో..

**తవ్వినా కొద్ది పెంకలే..**

**అభిలాష్ 'ది ఆత్మ హత్య?.. హత్య?**

**ప్రేమ, దోమనే... శాపమైందా ..?**

**మంత్రి శ్రీధర్ బాబు చొరవతో పోలీసులు ఆరా..**







## బాధ్యతయుతంగా పని చేయండి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- ప్రజలతో మమేకం కండి
- అత్యుత్తమ సేవలు సేవలందించండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వైద్యాధికారులతో సమీక్ష

కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): వైద్యాధికారులు అత్యుత్తమంగా సేవలు అందిస్తూ బాధ్యతా యుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆడిటోరియంలో పీహెచ్ సీ, యూపీహెచ్ సీ వైద్యాధికా రులు, ఎంఎల్ హెచ్పీ డాక్టర్లతో వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మిగతా 2లో..

## పకడ్బందీగా మొదటి దశ ఈవిఎం ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మొదటి దశ ర్యాండమైజేషన్ లో జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాల కేటాయింపు
- ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ -03:లోక్ సభ ఎన్నికలలో వినియోగించే ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల మిగతా 2లో..

## నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెదలాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**రౌడీ షీటర్లకు ఎస్పీ కౌన్సిలింగ్**



సిరిసిల్ల, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్ కు నెరప్రవృతిలో మార్పు తెచ్చేందుకు బుధవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ రౌడి షీటర్స్ మెళ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేరం, ప్రస్తుతం వారి జీవన విధానంను ఎస్పీ అడిగి తెలుసుకొని, వారి ప్రవర్తనలో మిగతా 2లో..

# పుట్టిన రోజే మరణం

మొదటిపేజీ తరువాయి...
ఆత్మహత్య గా చిత్రికరించారు. మత్తు పదార్తాలకు అలవాటు పడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని, బావిలో దూకి ఆత్మహత్య కు పాల్పడి ఉండవచ్చు. అని భావించారు. రోజులు గడిచి పోతున్నవి.మొండెం దొరికి నెల రోజులయింది. తల మాత్రం దొరక లేదు. చేతికి మట్టి అంట కుండా చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. కానీ అభిలాష్ తల్లి దండ్రులను తమ కొడుకుది ఆత్మహత్య కాదు. హత్య నే నని తల బాదుకున్న పట్టించుకున్న వాడే లేకుండా పోయారు. యాజమాన్యం, పోలీసులు కూడా చేతులు దులుపుకున్నారు . ఈ విషయం మంత్రి శ్రీధర్ బాబు వద్దకు చేరుకుంది.

మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గానికి చెందిన కాటారం మండలం దామరకుంట చెందిన శ్రీనివాస్ దంపతుల కుమారుడే అభిలాష్. తమకు అన్యాయం జరిగింది. నా కొడుకు మొండెం దొరికింది. తల దొరక లేదు. నా కొడుకు ను హత్య చేసి, ఆత్మహత్య గా మార్చిండ్లు అని మంత్రి ముందు బోరున ఏడుస్తూ చెబుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు శ్రీధర్ బాబు ఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసు అధికారులను ఆదేశించారు. అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా అభిలాష్ తలను వెతకాల్సిందే అని చెప్పారు. ఆ తర్వాత రోజే ఆ వ్యవసాయ బావిలో ఉన్నటువంటి నీటిని పూర్తిగా తీసే యంత్రాలతో మొత్తం తోడేశారు. అప్పుడు మొండెం దొరికిన బావిలోనే పుర్రె లభించింది. అయితే ప్రేమ వ్యవహారమే హత్యకు కారణమైందా లేదా మరేదైనా ఘటన జరిగిందా అనేది పోలీసుల విచారణలో తేలాల్సిందే. అభిలాష్ అనుమాస్పద మరణం వెనుక మరో కొత్త కోణం వెలుగు చూస్తోంది. అబిలాష్ ఒక అమ్మాయిని ప్రేమించినట్లు, అదే అమ్మాయిని తోటి స్నేహితుడు కూడా ప్రేమిస్తున్నట్లు సమాచారం. అయితే అతడి ప్రేమను నిరాకరించడంతో పగ పట్టిన స్నేహితుడే అభిలాష్ ను ఒక పథకం ప్రకారం బర్త్ డే దావత్ పేరిట నమ్మించి హత్య చేసి తల, మొండెం బావిలో పడేసి వెళ్లినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ విషయం పొక్కితే కళాశాల మచ్చ వస్తుందనే కోణంలో గంజాయి కట్టు కథ అల్లి ఉండవచ్చని ప్రజలు చర్చించు కుంటున్నారు. మంత్రి శ్రీధర్ బాబు రాక తో అభిలాష్ అనుమానస్పద మరణం కథ, దాని వెనుక ఉన్న తతంగం మళ్ళీ తెర పైకి వచ్చింది. అభిలాష్ అనుమానస్పద మరణం వెనుక ప్రేమ వ్యవహారమా..? లేదా గంజాయి ఉదంతమా..? అనే కోణంలో పోలీసులు ఆరా తెస్తున్నట్లు సమాచారం.

# బాధ్యతయుతంగా పని చేయండి



మొదటిపేజీ తరువాయి..
దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీక్షకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గర్భిణులు ప్రైవేటు దవాఖానలకు వెళ్లి నష్టపోకుండా చూడాలని చెప్పారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యాధికారులు నిరంతరం ప్రజలతో మమేకం కావాలని, అప్పుడే మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. గ్రామాలతోపాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఉపాధి హామీ కూలీలు పనిచేసే చోట విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. మంచి సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా మాత్రం ఎప్పుడూ ఉండవద్దని పేర్కొన్నారు. పనితీరు మార్చుకోని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మంచి పనితీరు కనబరిచినందుకు ఎన్ క్యూఏఎస్ సర్టిఫికెట్లను వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, కరీంనగర్, హుజురాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో లు జువేరియా, చందు, డిటిసిఓ రవీందర్ రెడ్డి, డి ఎం ఓ రాజగోపాల్, డీఐఓ సాజిత హత హరి, పీఓ ఎమ్ హెచ్ఓ సన జువేరియా, డెమో రంగా రెడ్డి, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తా

మొదటిపేజీ తరువాయి...
అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే 300 ఇచ్చిన సంతోషమనీ అన్నారు. 2014 తర్వాత పీఎఫ్ ఉన్న వారికి పెన్షన్ రావడం లేదు. పెన్షన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలి. నాన్ పీఎఫ్ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. టేకేదార్ల సమస్యలు మీ కోసం కష్టపడి గెలిపించుకుంటాం అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు మద్దతుగా నిలువాలని ఎంపిగా జీవన్ రెడ్డీనీ గెలిపించాలని ప్రశ్నించే గొంతు పార్లమెంట్ లో అడుగు పెడితే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బీడీ కార్మికులకు జగిత్యాలలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలకు కేటాయించిన పదవిని బీసీలకు అందేలా కృషి చేసిన జీవన్ రెడ్డీ వెంట ఉంటామని జగిత్యాల రూరల్ ఎంపీపీ మంగలారపు మహేష్ అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో జీవన్ రెడ్డి లేని లోటు కనపడుతుందని పార్లమెంట్ కు పంపితే దేశంలోనే అభివృద్ధి చేస్తారు. మతం పేరుతో కొంతమంది ప్రజలను విడదీస్తూ ఎన్ని పదవులు నిర్వహించినా నిరాడంబర జీవితం జీవన్ రెడ్డికే సాధ్యం అని పార్లమెంట్ లో జీవన్ రెడ్డీ గళం వినిపించేలా జగిత్యాల నియోజకవర్గం నుండి 1 లక్ష మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. నేను



ఎమ్మెల్యేగా కేవలం జీవన్ రెడ్డి ఆశీస్సులతో గెలిచాను అని మేడిపల్లి సత్యం అన్నారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తా స్థానికంగా ఉపాధి కరువై కుటుంబాన్ని వదిలి గల్ఫ్ బాట పడుతున్నారు. యూపీఏ పాలనలో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలని సోనియా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందించారు. అందరి ఆశీర్వాదం ఉంటే పార్లమెంట్లో అడుగుపెడుతా అని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్కు ఎన్నికైన తర్వాత బీడీ కార్మికులకు గల్ఫ్ కార్మికుల సమస్యలు బీడి కార్మికుల సమస్యలపై గళమేత్తుతా అని హామీ ఇచ్చారు. వెయ్యి బీడిలకు 300 వేతనం పెంచేలా చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చారనీ గుర్తు చేశారు. బీడి కార్మికులకు వచ్చే పీఎఫ్ పెన్షన్ తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ అందేలా కృషి చేస్తాను. ఇళ్లులేని బీడి కార్మికులకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు కేటాయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. జగిత్యాలలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుతో బీడి కార్మికులకు మేలు జరుగుతుందని జగిత్యాలలో ఈపీఎఫ్ కార్యాలయం ఏర్పాటు చేస్తాం రాష్ట్ర ప్రభుత్వ హక్కుల రక్షణ కోసం కేంద్రానికి రాష్ట్రానికి అనుసంధాన కర్తగా పని చేస్తానని పార్లమెంట్ లో కోట్లాడి సమస్యలు పరిష్కారిస్థాను. జగిత్యాల అంటే జీవన్ రెడ్డీ జీవన్ రెడ్డి అంటే జగిత్యాల అనే విధంగా పార్లమెంట్ లో గళం వినిపించి సమస్యలు పరిష్కారిస్తాను మీ సమస్యలు నా సమస్యలుగా భావించి గల్ఫ్ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయించి అండగా నిలుస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, బీడీ టేకేదార్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల వెంకట్, జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, గిరి నాగభూషణం, దేశాయ్, దుర్గయ్య, బండ శంకర్, కొత్త మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మొదటి దశ ఈవిఎం ర్యాండమైజేషన్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..
మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో, రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ మొదటి దశలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించడం జరుగుతుందని, రెండవ దశలో ఈవీఎం యంత్రాలను రిటర్నింగ్ అధికారి పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపు చేస్తారని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు ప్రస్తుతం ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మనకు



అవసరం ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు కంటే 25 శాతం అదనంగా, వివిప్యాట్ లు 40 శాతం అదనంగా కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేసామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేశామని అన్నారు.మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అందించారు, ఈ.వి.ఎంలు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూంకు తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. లోక్ సభ ఎన్నికలు దగ్గరవుతున్న నేపథ్యంలో నామినేషన్ సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలు, ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదు మార్గదర్శకాలు, గరిష్ట ఎన్నికల ప్రచార ఖర్చు పరిమితి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గుర్తించిన స్టార్ క్యాంపెనర్ల ప్రచార ఖర్చు నమోదు మార్గదర్శకాలను కలెక్టర్ వివరించారు. హెలిపాడ్ కోసం అనుమతులను జిల్లా ఎన్నికల అధికారి అందిస్తారని, పార్లమెంటు స్థాయిలో వినియోగించే వాహనాలకు రిటర్నింగ్ అధికారి, జిల్లాలో వినియోగించే వాహనాలకు జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇస్తారని, స్టార్ క్యాంపెనర్ల ప్రచార సమయంలో వారు వినియోగించే వాహనాల ఖర్చు పార్టీ పరిధిలో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి. హనుమా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెదలాలి



మొదటిపేజీ తరువాయి
మార్పు రావడానికి ఒక అవకాశం కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవిస్తూ ఉండాలని, తొందర పాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని మీ కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. రౌడీ షీటర్స్ తన కుటుంబం, పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వారి ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదంతమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు.సమాజంలో ఒక రౌడిగా కాకుండా మీ పిల్లలకు ఓ మంచి తల్లిదండ్రులుగా ఉంటూ హీరోగా మిగిలిపోవలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ కి ఒక అవకాశం కల్పిస్తున్నని పార్లమెంట్ ఎన్నికల అనంతరం డిసెంబర్ లోగా మీ మీ ప్రవర్తనలో మార్పు వస్తే మీ మీద ఉన్న రౌడి షీట్స్ తొలగించేందుకు అవకాశం ఉంటుందని,దానికి కోసం ప్రతి ఒక రౌడీ షీటర్ కదలికలు,చర్యల పై పోలీస్ నిఘా ఉంటుందని, నేర ప్రవృతిలో మార్పు రాకపోతే చట్ట పరంగా చర్యల తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని,ఏలాంటి ప్రలోభాలకు గుర్రై నేరాలకు పాల్పడకుండా నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీషీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

### ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ మాజీ సర్పంచ్ ఊరడి రామ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య సుమారు 50 మంది బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సరైన గుర్తింపు లభించలేదని, గతంలో ఎన్నిసార్లు ముంపు గ్రామాల సమస్యలపై గత ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ కనీసం పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గతంలో ముంపు గ్రామాల సమస్యలపై ఎన్నో ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు చేశారని, ముంపు గ్రామాల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా కేవలం ప్రభుత్వ విప్ ద్వారానే సమస్యలకు పరిష్కారం నెరవేతుందన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి ఘన స్వాగతం పలుకుతున్నానన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలో, దేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య 97వ జయంతి వేడుక

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణా సాయుధ పోరాట యోధుడు తోలి అమరుడు దొడ్డికొమురయ్య 97.వ జయంతి వేడుకను పురస్కరించుకొని బుధవారం మెట్ పల్లి దొడ్డి కొమరయ్య చౌరస్తా వద్ద తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహానికి కురుమ సంఘం అధ్యక్షులు కోట రమేష్, కురుమ సంఘ నాయకులు ,సంఘ సభ్యులు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ కొరకు ప్రాణాలకు తెగించి పోరాడిన వ్యక్తని, ఆయన పోరాటాన్ని తెలంగాణ ప్రజలు ఎవరు మరువరన్నారు.అలాగే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోట రమేష్, తుల ఉమా రాజేందర్ , కోట మహేష్,నడిపి సాయిన్న,కోరే రవి, కాచర్ల అంజయ్య ,కోరే మధు, గంగారం కురుమ సంఘకులబాంధవులు,తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో పర్యటించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని 24వ వార్డులో బుధవారం హలో గుడ్ మార్నింగ్ కోరుట్ల అనే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వార్డులో పాల్గొని వార్డులోని సమస్యలను అన్ని విధాలుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో కలిసి తేనీరును సేవించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాడులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు తెలియజేస్తే త్వరిత గతిన పనులు చేయిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబ్ చర్లపల్లి ఆనంద్ గౌడ్, రమేష్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,లతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం

బీరుపూర్ (సారంగాపూర్), ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల కేంద్రంలోని గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన గొల్లపెల్లి లక్ష్మి నర్సు కుటుంబ సభ్యులకు బీరుపూర్ గౌడ సంఘం తరుపున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గౌడ యూత్ సంఘం అధ్యక్షుడు భైరవేణి సత్యనారాయణగౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, నాయిని గణేష్ గౌడ్, పులి నరేష్ గౌడ్, గుండ నర్సయ్య, పలువురు గౌడ సంఘ సభ్యులు ఉన్నారు.



# ఇసుక రీచ్‌తో తాగునీటికి ముప్పు

సుల్తానాబాద్ ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి) మండలంలోని గట్టేపల్లి మానేరు వాగు నుండి ఇసుక రీచ్ యజమానులు ఇసుకను తరలిస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలోని గట్టేపల్లి ప్రజలు ఆందోళన చేశారు ఈ సందర్భంగా ఇష్టారాజ్యంగా ఇసుక తోడేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీటికే కాకుండా త్రాగునీరు కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇసుక రీచ్ పేరుతో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని అన్నారు గట్టపల్లి గ్రామస్తులు ఈనెల రెండున జిల్లా కలెక్టర్ పెద్దపల్లి జిల్లా పరిధిలో మానేరు నదులపై 18 రీచులలో ఇసుక తీయుట కు ఇచ్చిన అనుమతులపై గట్టపల్లి గ్రామ ప్రజలు అభ్యంతరం తెలియజేస్తూ ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులు గట్టపల్లి మానేరు ఇసుక రీచ్ ప్రదేశాన్ని పరిశీలించి గ్రామస్తులు తెలిపిన వివరాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని మైనింగ్ ఏడి శ్రీనివాస్ తెలిపారు 2023లో ఇసుక త్రవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై ప్రభుత్వ పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని టి



ఎస్ ఎం డి సి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఈసీ అనుమతులను సమర్పించనందున కోర్టు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇసుక త్రవ్వకాలు వాటి రవాణాపై స్టే విధించినట్లు దామోదర్ రావు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఈసీ అనుమతులు లేకుండా ఇసుక రవ్వకాలు రవాణా అనుమతించడం కోర్టు ధిక్కారణ కు వస్తుందని ఇదివరకే అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతుతో ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు రెండు నుండి మూడు మీటర్ల లోతుకు చేరడంతో రైతులకు సాగునీరు అందక వ్యవసాయ పంట పొలాలు ఎండిపోతున్నాయని పంట చేతికి వచ్చే



పరిస్థితి లేదని త్రాగునీటి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గట్టపల్లి గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే ఇసుక త్రవ్వకాలను నిలిపివేసి భూగర్భ జలాలను కాపాడాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని దన్ నాయక్ దామోదర్ రావు కోడి కనకయ్య రాజమౌళి ఎంపిటిసి శీలం శంకర్ గుర్రం శ్రీనివాస్ మూల సత్యం తదితరులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి పి శ్రీనివాస్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి సిఐ సుబ్బారెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : జాతీయ మాల మహనాడు ఆధ్వర్యంలో చేపడుతున్న రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని డివిజన్ కన్వీనర్ ఎరుకల రమేష్ లు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జాతీయ మాల మహనాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్నామన్నారు. కానీ ఈనాడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసమైపోతున్నాయని వాపోయారు. స్వేచ్ఛగా



జీవించే, మాట్లాడే హక్కును కోల్పోతున్నామని, ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలను కులాలుగా మతాలుగా విడగొట్టి మనువాద వారసత్వాన్ని అమలు చేస్తుందని వారు ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, పీడిత సామాజిక వర్గాలను సంఘటిత పరిచి రాజ్యాంగాన్ని రక్షిస్తూ మనువాద పాసీజాన్ని పాతర వేయడానికి జాతీయ మాలమహనాడు బాధ్యతగా రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యంగ రక్షణ యాత్రను చేపట్టిందన్నారు. ప్రజాస్వామిక వాదులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈ యాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలన్నారు. అదే విదంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నా గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని మాలలందరు బలపర్చి పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ గెలుపుకు సహకరించాలని కోరారు. అలాగే మాల కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రెసిడెంట్ జంజర్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల పోచమల్లు, నాయకులు బడికల లింగన్న,దాసరి గట్టయ్య, బడికెల మనోజ్, పొనగంటి రమేష్, జంజర్ల చందర్, జంజర్ల శ్రవణ్, రాజులు పాల్గొన్నారు.

## పట్టణంలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు

# ఇబ్బందులు కలగకుండా చూడాలి

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎన్ ఎస్ యు ఐ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) : పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయం కావడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి రోడ్ల దుస్థితిని బాగుపరిచి ప్రజలను ఆదుకోవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో పలువాడల్లో రోడ్లన్నీ గుంతల మయం కావడంతో ప్రజలు తీవ్ర బ్బందులుఎదుర్కొంటున్నారన్నారు.ముఖ్యంగా కారులు,ఆటో రిక్షాలు, మోటార్ బైకులు, తీవ్రంగాదెబ్బతింటున్నాయన్నారు.దీంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని బాటసారులు సైతం రాత్రి వేళల్లో నడుస్తున్న తరుణంలో గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారన్నారు.అధికారులు లకు ఎన్నిసార్లువిన్నవించినప్పటికీ నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా 22వ వార్డులో ఏ గల్లిలో చూసిన ఆ గల్లీలో సిసి రోడ్లు గుంతల మయం కావడం మూలంగా ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు పట్టణంలోని రోడ్లపై దృష్టి సారించి రోడ్లను బాగుపరచాలని ఆయన కోరారు.ఇదిలా ఉంటే మిషన్ భగీరథ పనుల కోసం చేసిన పనులలో భాగంగా అప్పుడు గుంతలు తవ్వి ఎట్టకేలకు పూడ్చి వేశారని అలాగే వదిలివేయడం మూలంగా రోడ్లన్నీ గుంతల మయం అయ్యాయని ఆయన పేర్కొన్నారు.అప్పటి 24 వ వార్డు కౌన్సిలర్ గా కీర్తిశేషులు తాళ్లపల్లి లక్ష్మమ్మ పని చేస్తున్న సమయంలో రోడ్లన్నీ అద్దంలో తలపించేవని ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పట్టణంలో నెలకొన్న రోడ్ల దుస్థితిని బాగు చేయాలని ఈసందర్భంగా అధికారులను కోరారు.



## యంటిఆర్ఎస్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తిరుమల



గోదావ రిఖ ని, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ ( య ంటిఆ ర్ఎ స్ఎస్) పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా మేకల తిరుమల పేరును మంగళవారం యం టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్ ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ ఖైరతాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో యంపి అభ్యర్థిగా నియామక పత్రాన్ని మేకల తిరుమలకు పార్టీ వ్యవస్థాపకులు అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం అశోక్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం, సేవారంగం, జర్నలిస్టుగా ఎన్నో రంగాల్లో మంచి గుర్తింపుని తెచ్చుకున్న మేకల తిరుమలను తమ పార్టీ తరపున పెద్దపల్లి పార్లమెంట్ పోటీ లో ఉంచుతున్నట్లు తెలిపారు.పెద్దపల్లి ప్రజలు తిరుమల కు మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం తిరుమల మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఎం టిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన జాతీయ అధ్యక్షులు అశోక్ ,సహకరించిన పార్టీ ఇతర నాయకులకు,కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాధ్దాం

### దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

మంథని, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) మంథని పట్టణంలో యాదవ సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళు లార్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి,పోరాట స్ఫూర్తినీ ప్రపంచానికి చాటిన నిప్పు కణిక దొడ్డి కొమురయ్య అని అన్నారు.సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా 40 వెల ఎకరాలను భూస్వాముల నుండి లాక్కొని పేద ప్రజలకు పంపిణి చేశారు.నైజాం నుండి విముక్తి పోరాటంలో 10 వెల మంది అమరులయ్యారు.దొడ్డి కొమురయ్య యొక్క జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ కుర్మ సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన కిష్టా స్వామి,కన్నెబోయిన ఓదెలు,డివిజన్ నాయకులు మాదరబోయిన కిషన్, మిరాల చంద్ర శేఖర్ ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్, ఇరుగురాల ప్రసాద్,మంథని కిష్టయ్య,ప్రసాద్ లు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన విద్యార్థుడ్ని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామనికీ చెందిన విద్యార్థి కుమ్మరిపల్లి కార్తిక్ న్యూ విజన్ పాఠశాలలో 5వ తరగతి చదువుతూ అదే పాఠశాలలో నవోదయ కోచింగ్ తీసుకుని నవోదయ పరీక్ష రాసి సీటు సాధించినందుకు బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కార్తిక్ ను శాలువా తో సన్మానించి, పుస్తకాలు అందచేశారు. అనంతరం న్యూ విజన్ స్కూల్ యాజమాన్యం ను అభినందించారు.ఈకార్యక్రమంలోపాఠశాలకరస్పాండెంట్ గుమ్మల తిరుపతి, నాయకులు సున్నం సత్యం,ఉపాధ్యాయులు అకు రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయి

సుల్తానాబాద్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి): వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై కార్యాలయాలకు వస్తుంటారని వేసవి కాలం దృష్ట్యా మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతారని వాటిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ దివ్య దర్శన్ రావు ఎంపీఓ ఫయాజ్ అలీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కండి

### కలెక్టర్ పమేలా సత్పతి
### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు, పనుల నిర్వహణపై సమీక్ష





కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): మహిళలైతే చక్కగా పని చేయిస్తారని, డబ్బు వృధా చేయకుండా పొదుపుపై దృష్టి పెడతారని, అందుకే మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్ద బాధ్యత అప్పగించిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నదని, అందుకే జిల్లా, మండల సమైక్య సంఘాల ప్రతినిధులు పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా, మండల సమైక్య సంఘాల ప్రతినిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు, పాఠశాలలో చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమైక్య సంఘాల ప్రతినిధులకు సూచించారు. మనస్ఫూర్తిగా పనిచేస్తూ పాఠశాలల రూపు రేఖలు మార్చాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో టాయిలెట్స్, కిచెన్ షేడ్స్, కాంపౌండ్ వాల్స్, అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సరఫరా తోపాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. పనులు చేపట్టడంలో వీవో అధ్యక్షురాలు కీలకంగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే పనులు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో చక్కగా పనులు చేసి సంఘాల ప్రతినిధులు ఇతరులకు రోల్ మోడల్ గా నిలవాలని సూచించారు. పనులు చేయించినందుకు మూడు శాతం అడ్మినిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వం అందిస్తుందని, దీంతో అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా మండల స్థాయిలో పనుల నిర్వహణపై వర్క్ షాప్ లు పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాలకు ఇదొక మంచి అవకాశమని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో అన్ని పనులన్నీ జూన్ 10లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఈఓ జనార్దన్ రావు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మెప్మా పిడి రవీందర్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

### జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



వేములవాడ, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ విమర్శించారు. వేములవాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా, ఇచ్చిన హామీలన్నీ ఇప్పటివరకు నెరవేర్చలేదని, రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మొన్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేపట్టిన రైతు దీక్షకు మద్దతుగా మీడియా సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, అకాల వర్షాల ద్వారా పంట నష్టపోయిన రైతులకు ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం, కౌలు రైతులకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం, పంట ధరలపై ఐదువందల రూపాయల బోనస్ వంటి హామీలను నెరవేర్చి, రైతులను ఆదుకోవాలని అన్నారు. వంద రోజుల్లో రైతులకు ఎలాంటి హామీని నెరవేర్చక పోవడంతో తమ పార్టీ రైతులకు మద్దతుగా దీక్షలు చేపడుతుందన్నారు. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, తమ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా రైతులకు అండగా ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నుండి తమ అభ్యర్థి బండి సంజయ్ రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానన్న ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, జిల్ల ఉపాధ్యక్షులు గోపాడి సురేందర్ రావు, సిరికొండ శ్రీనివాస్, జిల్ల కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్, మోహన్ రావు, మండల అధ్యక్షులు గొట్టె రామచంద్రం, పొంచెట్టి రాకేష్, మహాకాళీ శ్రీనివాస్, గంగరాజు, సురువు వెంకట్, జింక అనిల్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలతో పాటు, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహనపై ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ.
### సైబర్ సెల్ డిఎస్పి డివి రంగారెడ్డి





మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) :సైబర్ నేరాలతో పాటు సైబర్ భద్రతపై ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెల్ డి.ఎస్.పి డివి రంగారెడ్డి అన్నారు బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జ్ఞానోదయ డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు, సైబర్ భద్రత,సైబర్ నేరాలపై అవగాహన సదస్సును పోలీసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి వి రంగ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపైఅవగాహనకల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారని వాటిని వాడేటప్పుడుతీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకుసూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాలనియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సిఉంటుందన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరిఅన్నారు. ఈకార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ టి ఎస్ పి డివి రంగారెడ్డి, మెట్ పల్లిడి.ఎస్.పిఉమామహేశ్వరావు, మెట్ పల్లి సీఐ, ఎస్ఐ లతో పాటు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## అఖిల్ కుటుంబానికి మంత్రి పొన్నం పరామర్శ

కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు అఖిల్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిల్ అకాల మరణం చెందడం పట్ల పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన అఖిల్ కుటుంబాన్ని ఆదుకుంటామని, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహ్సిన్, టిపిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజ్, మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, షహబాస్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపు

**ఉమ్మడి కరీంనగర్ డిసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ**

కథలాపూర్, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రస్తుతం బిజేపి పార్టీకి వ్యతిరేక గాలి వీస్తోందని తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారని, ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి దేశంలో అధికార మార్పిడి ఖాయమని అన్నారు. తొలి నుంచి పేదల పార్టీగా..అణగారిన బహుజన వర్గాలకు అండగా నిలిచే పార్టీగా కాంగ్రెస్ కు ఇప్పుడు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఆదరణ పెరిగిందన్నారు. మోడీ దేశానికి ప్రమాదమని నిరుద్యోగులు మోడీ ప్రభుత్వం పైన రగిలి పోతున్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉనికి లేదన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన గ్యారెంటీల అమలు పట్ల ప్రజలు ఆకర్షితులైనారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

# నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పాశం రాజేందర్ రెడ్డి



ఇల్లంతకుంట ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి)2024 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పాశం రాజేందర్ రెడ్డిని నియమించారు. బండి ఇవన్నీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,శ్రీధర్ బాబు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిత్రులు సుంకేట్ అన్వేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. నాపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ కు సంబంధించి సిరిసిల్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుటకు ప్రతి గ్రామంలో ఓటర్ వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీ స్కీం లలో భాగంగా మహిళలకు ఇచ్చిన బస్సు ఫ్రీ 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ 500 రూపాయలకే గ్యాస్ మరియు రానున్న రోజుల్లో చేపట్టేటువంటి రైతు భరోసా రైతు బీమా 500 రూపాయలబోనస్ కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేసి కాంగ్రెస్ వైపు వారు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తల వెంట ఉండి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 3: కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జాహిద్ పాష బుధవారం రోజున చలివేంద్రాన్ని ప్రారంభించారు రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ధీరజ్ ఆర్ ఐ ఉదయశ్రీ రెవెన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# శ్రీరామనవమి జాతర బ్రహ్మోత్సవములపై కలెక్టర్ సమీక్షా సమావేశం

**పాల్గొన్న జిల్లా వివిధ శాఖల అధికారులు**
**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగవద్దు**
**అత్యవసర సేవలకై అన్ని ఏర్పాట్లు**
**పార్కింగ్, వైద్యం,త్రాగునీరు కై ఏర్పాట్లు**
**భక్తుల సౌకర్యం కోసం మహా అన్నదానం**
**జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**



జమ్మికుంట, ఏప్రిల్3( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అపర భద్రాద్రిగా పిలువబడే ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 15 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు మెచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టం శ్రీరామనవమి రోజున 17వ తేదీన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎండా కాలం నేపథ్యంలో శ్రీరామనవమి వేడుకలకు హాజరయ్యే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. చలువ పందిళ్ళు, క్యూ లైన్లు, బారికేడ్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, నల్లాలు, వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్య సిబ్బంది మందులను అందుబాటు లో ఉంచాలని సూచించారు. 108, 104 వాహనాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్య భక్తులు ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడికక్కడ భక్తుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ ను సరఫరా చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కోనేరు వద్ద గజ ఈతగాలను మత్స్య శాఖాధికారులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు ఇబ్బందులు పడకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆర్టీసీ అధికారులు భక్తులకు అవసరమైన బస్సులను ఇల్లందకుంట వరకు నడిపించాలని సూచించారు. 17న సీతారాముల కళ్యాణం, 24న జరిగే పెద్ద రథం కార్యక్రమానికి భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపిఓ రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ అంజన్ రావు, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, ఇల్లందకుంట ఆలయ ఈవో కే సుధాకర్, పోలీస్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ

**కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): ఈవీఎంల 1st రాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఈవీఎంల, వీవీ ప్యాట్ల 1st రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాండమేషన్ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆయా రాజకీయ పార్టీల నేతలకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ రాండమైజేషన్ కార్యక్రమం పూర్తయిన తర్వాత ప్రతి ఒక్క ఈవీఎంను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని తెలిపారు. మొదటి రాండమైజేషన్లో ఈవీఎంలు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అలాట్ అవుతాయని చెప్పారు. రెండో విడత రాండమైజేషన్ లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఈవీఎంలు అలాట్ అవుతాయని పేర్కొన్నారు. వీటికి సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీల నేతలకు అందిస్తామని తెలిపారు. లిస్టులో పేర్కొన్న వాటికి అలాట్ చేసిన వాటికి పోల్చి చూసుకోవచ్చని చెప్పారు. వాటి ప్రకారం ఎలాంటి తేడాలు వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఆయా రాజకీయ పార్టీలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేశ్ బాబు, కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, టిడిపి నాయకుడు కల్యాణ అగయ్య, బిజెపి నాయకులు బంద రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం నాయకుడు సయ్యద్ బర్కత్ అలీ, టిఆర్ఎస్, సిపిఎం నాయకులు ఏ శ్రీనివాస్ రెడ్డి, డీ నరేశ్ పటేల్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య**
**పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో నిర్వహించిన 5కే రన్ లో పాల్గొన్న ఆర్డిఓ**




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -03: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ లతో కలిసి పాల్గొని జెండా ఊపి 5కె రన్ ను ప్రారంభించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా, జండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కే రన్ ను నిర్వహించారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, రాబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించు కోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసు కోవాలని, జాబితాలో తమ పేరు లేని పక్షంలో వెంటనే నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు సమర్పించాలని, పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్,తహశీల్దార్ రాజ్ కుమార్, మునిసిపల్, రెవెన్యూ ఉద్యోగులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3: ఓటు హక్కు లేని వారు ప్రతి ఒక్కరు ఓటర్గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ జహీద్ పాషా సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం లక్ష్మీపురం గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం రోజున ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించారు ఓటు హక్కు లేని వారు ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఓటు హక్కు పొంది ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ప్రజలు పాల్గొన్నారు





**ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళ కాపాడిన బ్లూ కోర్టు సిబ్బంది**

మల్యాల, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి) : మల్యాల క్రాస్ రోడ్ సమీపంలోని వరద కెనాల్ లో మేడిపల్లి మండలం కొండాపూర్ కు చెందిన బొల్లె లక్ష్మి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.బ్లూ కోర్టు సిబ్బంది ప్రసాద్ నర్సింగరావు కు సమాచారం అందగానే సంఘటన స్థలానికి చేరుకొని మహిళను రక్షించారు.లక్ష్మి గత కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతుందని మల్యాల లోని తన అమ్మమ్మ ఇంటికి వస్తు ఆత్మహత్య ప్రయత్నించింది,వరద కాలువ లో నీరు తక్కువ ఉండడంతో ప్రాణాపాయం తప్పింది, మహిళను పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి,వారి బంధువులకు సమాచారం అందించడంతో తన కుమారుడు వచ్చి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభం



కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాల నాయకులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చలివేంద్రంలో డీఎంహెచ్ఓ సుజాత సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణ రావు రాగి శ్రీనివాస్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమల శారద, సుమలత, టీఎన్జీవోస్ నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, వెలిచాల సుమంత్ రావు, మారుపాక రాజేశ్, భరద్వాజ్, నేరెళ్ల కిషన్, పోలు కిషన్ సేవియా నాయక్, రమేష్ గౌడ్ శంకర్ యాదవ్, కొండయ్య, మన్మీత్ సింగ్, కాళిచరణ్, ప్రభాకర్ రెడ్డి కేశవరెడ్డి, లింగయ్య పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దు

**పవర్ గ్రిడ్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , ఏప్రిల్ –03:400కేవి విద్యుత్ లైన్ ల క్రింద మంటలు పెడితే పెను ప్రమాదం సంభవిస్తుందని, హై టెన్షన్ విద్యుత్ లైన్ల క్రింద ఉన్న పంట పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవి విద్యుత్ లైన్ ల క్రింద పంట అవశేషాలను తగలబెట్టవద్దని, పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథ ని, కమాన్పూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాలలో 400 కేవీ విద్యుత్ లైన్ల క్రింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్ ల క్రింద తగలబెట్టడం మానుకోవాలని పవన్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజంలో రౌడీగా కాకుండా మీ పిల్లలకు హీరోల ఉండండి

**మీ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండి.**
**నెరప్రవృతిలో మార్పు తెచ్చేందుకు జిల్లాలోని రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్ నెరప్రవృతిలో మార్పు తెచ్చేందుకు బుధవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో రౌడి షీటర్స్ మెళ ఏర్పాటు చేసి వారు చేసిన చివరి నేరం, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకొని వారి ప్రవర్తనలో మార్పు రావడానికి ఒక అవకాశం కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ యెక్క ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవిస్తూ ఉండాలని, తొందర పాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని మీ కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు.రౌడీ షీటర్స్ తన కుటుంబం, పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని వారి ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు.సమాజంలో ఒక రౌడిగా కాకుండా మీ పిల్లలకు ఓ మంచి తల్లిదండ్రులుగా ఉంటూ హీరోగా మిగిలిపోవలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ కు ఒక అవకాశం కల్పిస్తున్నని పార్లమెంట్ ఎన్నికల అనంతరం డిసెంబర్ లోగా మీ మీ ప్రవర్తనలో మార్పు వస్తే మీ మీద ఉన్న రౌడి షీట్స్ తొలగించేందుకు అవకాశం ఉంటుందని,దానికి కోసం ప్రతి ఒక రౌడీ షీటర్ కదలికలు,చర్యల పై పోలీస్ నిఘా ఉంటుందని, నేర ప్రవృతి లో మార్పు రాకపోతే చట్టపరంగా చర్యల తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని,ఎలాంటి ప్రలోభాలకు గురై నేరాలకు పాల్పడకుండా నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచరి, సి.ఐ లు ,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి

**తగిన జాగ్రత్తలు జిల్లా అధికారులు చొరవ చూపాలి**
**జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లాలో ఈ ఏడాది అత్యంత వేడిగా ఉండే వేసవికి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సూచించారు. ఏప్రిల్ నుండి జూన్ మధ్య జిల్లాలో చాలా వరకు సాధారణ ఉష్ణోగ్రతలు కంటే ఎక్కువ నమోదవుతాయని జిల్లా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఈ ఏడాది అత్యంత వేడిగా ఉండే వేసవి వడదెబ్బ నుండి జిల్లా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్యాధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారికి డిఈవోలకు వర్చువల్ ఫోన్ కాన్ఫరెన్స్ లో పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. స్కూల్ విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనది కాబట్టి ప్రతి పాఠశాలలో ప్రార్ధన సమయంలో పిల్లలకు వడదెబ్బ తగలకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించవల్సిందిగా జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. జిల్లాలోని ఆశావర్కర్లు మరియు ఏఎన్ఎంలందరూ వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ వేసవిలో వడదెబ్బ వల్ల ఎక్కువగా ఇబ్బంది కాకుండా వారిని రక్షించే విధంగా రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎండ తివ్రతకు ఓఆర్ఎస్ విశిష్ఠత మరియు వైద్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరికీ వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా జిల్లా వైద్యాధికారి శ్రీదర్ ను ఆదేశించారు. ఉపాధిహామీ పనుల దగ్గర అదే విధంగా కొనుగోలు కేంద్రాల దగ్గర వారికి అందుబాటులో నీళ్ళు ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయితీ అధికారి దేవరాజం ను ఆదేశించారు. రోడ్ల మీద దొరికే చిరుతిండ్లు రంగు పానీయాలు తీసుకోకుండా ఆరోగ్యా న్ని కాపాడుకోవాలని అన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ గ్లూకోజ్ కలిపిన నీరు ఓరల్ రీ హైడ్రేషన్ మరియు పండ్ల రసాలు కొబ్బరినీళ్లు అదే విధంగా ముఖ్యంగా పౌష్టికాహారం తీసుకోవాలి సూచించారు. ఈ వేసవిలో జిల్లా ప్రజలందరికీ సేవకులుగా పనిచేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో మనవంతు బాధ్యత వహించాలని వసంత అన్నారు.

# రైతులకు నీళ్లు ఇస్తారా గేట్లు ఎత్తమంటారా

**కెసిఆర్ దిగిపోగానే రైతులను ఆగం చ రైతును ఏడిపించిన రాజ్యం బాగుపడదు**
**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ఏప్రిల్3( ప్రజా జ్యోతి): తెలంగాణ రైతులకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేసిన పంటలు మొక్క జొన్న ,పొలాలు నోటికడికి వచ్చినవి ఎండిపోతున్నవి అని ఈ నియోజకవర్గం లోని 106 గ్రామాలకు మరో తడి కోసం నీళ్లు అందించాలని, నీళ్లు ఇవ్వకపోతే స్వయంగా తానే గేట్లు ఎత్తుతానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు..బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామంలో మొక్కజొన్న ఎండుతున్న తీరును చూసి రైతుల పక్షాన మాట్లాడారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే రైతులు పంటలు వేసుకున్నప్పటికీ సకాలంలో నీళ్లు అందించగా పోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు... కెసిఆర్ హయాంలో గత పది సంవత్సరాలుగా నీళ్ల కోసం రైతులు ఏనాడు రోడ్లు ఎక్కలేదని అన్నారు. కెసిఆర్ పదవి నుంచి పక్కకు తప్పుకోగానే రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంతకింత అనుభవిస్తుందని అన్నారు. రైతుబంధు పూర్తి స్థాయిలో పడలేదని దాంతోపాటు రైతు బీమా, రుణమాఫీ, బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని అన్నారు. వెంటనే సాగు నీళ్లు ఇవ్వకపోతే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే ప్రజలు కాంగ్రెస్ నాయకుల్ని ఉరికిస్తారని అన్నారు. నియోజకవర్గం మొత్తంలో ఒక్క ఎకరం ఎండిన చూస్తూ ఊరుకోనని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పిఎస్ సి ఎస్ చైర్మన్ సంపత్ రావు, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్, మర్రిపల్లి గూడెం మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రమేష్ తో పాటు రైతులు గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.





**నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**

ముత్తారం ఏప్రిల్, 03 (ప్రజా జ్యోతి): బుధవారం రోజు ముత్తారం మండలంలో పలు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్. మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన దాసరి దామోదర్ గౌడ్ కుమారుడు ప్రశాంత్ గౌడ్–గాయత్రి మరియు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంతిని రాజయ్య పుత్రిక తేజశ్రీ – గణేష్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య మండల పార్టీ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి నూనె కుమార్, ఇల్లందుల అశోక్ గౌడ్ చంద్రమౌళి, పులి తిరుపతిరెడ్డి నరేడ్ల రమేష్ నరెడ్ల, రాములు కళాకారుడు కొండ్ర వెంకన్న గౌడ్ డా. షేరు స్వామి పొలం మల్లేష్, డా. సదానందం, శ్రీపతి జగన్ గౌడ్, ఎండి రహీం పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ ఎంపీడీవో

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3 : కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఫరి కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ జాహీద్ పాషా ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి అధికారులతో కలిసి బుధవారం రోజున వారి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం కనుకయ్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ వీసాలతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) : నిరుద్యోగులలను గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వారినుండి డబ్బులు వసూలు చేసి నకిలీ వీసా లు ఇచ్చి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ హసిఫ్ కొజకోడ్, కేరళ రాష్ట్రానికి చెందిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ నవీన్ ఎస్ ఐ చిరంజీవి లు తెలిపారు.జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 40 మంది నిరుద్యోగులను మెట్ పల్లి పట్టణానికి చెందిన ఏలేటి రమేష్ గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్దనుండి 26 వేల రూపాయలు వసూలు చేసి వారికి వీసాలు ఇచ్చాడు బాధిత నిరుద్యోగులు అట్టి వీసా తో గల్ఫ్ వెళ్ళడానికి హైదరాబాద్ విమానాశ్రయానికి వెళ్లగా అవి నకిలీ వీసా లని తెలిసి ఏజెంట్ అయిన రమేష్ ఇంటివద్ద ధర్నా చేసి మోసం చేసిన అతనిపై మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో కేస్ నమోదు చేసారు. నిందితున్ని ఫిబ్రవరిలో అరెస్ట్ చేసి విచారించాగా డబ్బులు తీసుకోని కేరళకు చెందిన హాసిఫ్ నకిలీ వీసాలను ఇచ్చాడని విచారణలో అంగీకరించగా నకిలీ వీసా లు ఇచ్చిన హాసిఫ్ పై క్రైం నెం 48/2024,51 /2024,52/ 2024,67 /2024, ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ముద్దాయి పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజకీయ పార్టీ లు బూత్ స్థాయి ఏజెంట్స్ ని నియమించుకోవాలి

**ఆర్డీఓ గంగయ్య**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ -03: రాజకీయ పార్టీ లు బూత్ స్థాయి ఏజెంట్స్ ని నియమించుకోవాలనీ ఆర్డీఓ బి.గంగయ్య తెలిపారు.బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ బి.గంగయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, 2024 ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 14 లోగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని, అలాగే ఒక పోలింగ్ బూత్ నుండి మరొక బూత్ కు బదిలీ చేసుకోవడానికి అవకాశం ఉన్నదని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు అయి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని, బూత్ స్థాయి ఏజెంట్స్ ని నియమించుకోవాలని ఆర్డీఓ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వరకట్నపు హత్య కేసులో నిందితునికి శిక్ష ఖరారు

**ఏడు సంవత్సరాల జైలు శిక్ష, ముప్పై వేల జరిమానా విధింపు తీర్పును వెల్లడించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్ జడ్జ్ ఎన్. ప్రేమలత**

కోనరావుపేట ఏప్రిల్ 03(ప్రజాజ్యోతీ): వరకట్నపు హత్య కేసులో నిందితునికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 30 వేల రూపాయల జరిమానను విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి ఎన్. ప్రేమలత తీర్పును వెల్లడించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన ఎక్కాల దేవయ్య కూతురు అయిన రేవతి అలియాస్ శిరీష 2017 సంవత్సరంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన కంటె నరేష్ కు ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి సమయంలో అత్తింటి వారి కోరికల మేరకు పది లక్షల 50 వేల రూపాయల నగదుతో పాటు 11 తులాల బంగారం, మోటార్ సైకిల్ కొరకు 70 వేల రూపాయలు ఇతర లాంఛనాలు ఇచ్చి వైభవంగా పెళ్లి చేశారు. ఒక సంవత్సరం దంపతులు కలిసి ఉండడంతో వారికి ఒక ఆడపిల్ల జన్మించింది. ఇదే క్రమంలో నరేష్ తల్లిదండ్రులు మరియు ఆడపడుచులు రెండు తులాల బంగారం, గొర్రెలు ఒక ఫ్లాట్ అదనపు కట్నంగా తీసుకురావాలని శిరిషను వేధింపులకు గురి చేశారు. పెద్దమనుషుల సమక్షంలో రెండుసార్లు పంచాయతీ జరిపి శిరీష భర్త అయినా నరేష్ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి 4 లక్షల రూపాయలు 11 మేకలు అదనంగా ఇచ్చి ఫ్లాట్ కూడా త్వరలోనే నరేష్ పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి 19 మార్చి 2021 రోజున తిరిగి అత్తింటికి పంపారు.కానీ అదే రోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తన కూతురు ఉరివేసుకొని చనిపోయిందని తెలవగా శిరీష తండ్రి దేవయ్య తన అల్లుడు, కూతురి అత్త,మామలు, ఆడపడుచులు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి తన బిడ్డ మరణానికి కారణం అయ్యారని



కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి అప్పటి డిఎస్పి చంద్రకాంత్ కంటే నరేష్ అతని తల్లి దండ్రులను ఆడబిడ్డలను రిమాండ్ కు తరలించారు. కాగా అప్పటి కేసు విచారణ అధికారి అయిన డిఎస్పి చంద్రకాంత్ కోర్టులో చార్జి సీటు వేయగా అప్పటి కోర్టు మానిటరింగ్ ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు కానిస్టేబుల్ మోహన్ సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ నరేందర్ లతీఫ్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు కేసును వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా న్యాయస్థానం న్యాయ మూర్తి ఎన్. ప్రేమలత ముందు నేరం రుజువు కావడంతో నిందితుడైన కంటే నరేష్ కు ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు 30 వేల రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

**వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష జరిమానా**

వేములవాడ, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి): ఇసుక అక్రమ రవాణా చేస్తూ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా విధించినట్లు డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి ఆధిరెడ్డి గతంలో తన యొక్క టీఎస్ 23 టీఆర్ 5685 గల నంబరు ట్రాక్టర్ తో రాత్రివేళల్లో కనగర్తి గ్రామ సమీపంలోని మూల వాగు నుండి అక్రమ రవాణా చేస్తున్న విషయమై గతంలో కోనరావుపేట పీఎస్ లో ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు అయినట్లు తెలిపారు. తదుపరి అట్టి ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాలని, చట్టవిరుద్ధంగా అనుమతి లేనిదే ఇసుక చేయకూడదని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. తదుపరి సత్ప్రవర్తనపై నవంబర్ 23, 2023న స్థానిక తహశీల్దార్ ఎదుట ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తు మీద బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, అయినప్పటికీ సదరు అలిపిరి ఆధిరెడ్డి నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఫిబ్రవరి 19, 2024న సుద్దాల గ్రామ శివారులో మరల పోలీసులకు పట్టుబడగా, కోనరావుపేట పీఎస్ లో కేసు నమోదు చేయబడిందని అన్నారు. తదుపరి బైండ్ ఓవర్ నిబందనలను ఉల్లంఘించినందున తగు చర్యలపై తహశీల్దార్ వద్ద హాజరుపరిచి, బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘన కింద ఒక లక్ష రూపాయల జరిమానా విధించగా, అలిపిరి ఆధిరెడ్డి అట్టి లక్ష రూపాయల జరిమానా ప్రభుత్వ ట్రెజరీ నందు చెల్లించినట్లు తెలిపారు.



నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితే ప్రజా ఆస్తి నష్టం చట్టం క్రింద కేసులు నమోదు చేసి, ఇసుక రవాణాకు ఉపయోగించే ట్రాక్టర్ ను కోర్టుల్9 డిపాజిట్ చేయడం జరుగుతుందని, సదరు ట్రాక్టర్ ఓనర్, డ్రైవరును రిమాండ్ కు తరలించడం జరుగుతుందని, బైండ్ ఓవర్ నిబంధనల ఉల్లంఘన క్రింద తగు జరిమానా విధించబడునని డిఎస్పీ హెచ్చరించారు.

# భూ సేకరణ ప్రతిపాదనలు రూపొందించాలి

**అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ భూ సేకరణ ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ఏప్రిల్– 03: వరంగల్ –మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు శనివారం లోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంచిర్యాల–వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, వరంగల్–మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో



అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను శనివారం నాటికి సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులతో జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాల కు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయే 455 మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం 36 కోట్లు మంజూరు చేసిందని, రామగిరి, ముత్తారం, మంథని తహసిల్దారులు సంబంధిత రైతుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి శనివారం నాటికి సమర్పించాలని, రైతులకు నష్టపరిహారం సొమ్ము వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.



ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు. ఎస్.,ఆర్. అండ్ బి.సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా కూడలి ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం

జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని కూడలి ప్రాంతాల్లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కమీషనర్ అనిల్ కు వినతిపత్రం అందజేశారు. ఎండల తీవ్రత చాల ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలకు త్రాగు నీరు అన్ని ప్రాంతాలలో అందుబాటులో లేనందున వేర్వేరు ప్రాంతాల నుండి జగిత్యాల పట్టణానికి ఎన్నో కారణాలతో వస్తున్నందున త్రాగు నీరు అందరు కొనుకొని త్రాగే పరిస్తితి ఉండదు కాబట్టి జగిత్యాల మున్సిపాలటీ పక్షనా చౌరస్తాలలో ముఖ్యమైన కూడళ్లల్లో చౌరస్తాలలో న్యూ బస్టాండ్ తిన్ ఖని చౌరస్తా టవర్ సర్కల్ మ ంచినీళ ్ళబావి అన్నపూర్ణ చౌరస్తా వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని జయశ్రీ కోరారు.





### ఐకేపీ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని
## రైతులు సద్వినియోగం చేసుకోవాలి
**దళారులను నమ్మి మోసపోవద్దు**

గంభీరావుపేట ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రముతో పాటు నర్మల గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరు.ఐకేపీ వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోవద్దనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ పద్మ, అంబేద్కర్ గ్రామ సమైక్య అధ్యక్షురాలు వినీల, ఏఈఓ ప్రవీణ్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఐకేపీ సీసి లావణ్య సిఏ గ్రామక్య సంఘంఅధ్యక్షులు వెంకట లక్షి , సభ్యులు ఐకెపి ఉద్యోగులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు
## తనిఖీ చేసిన సిఐ సుబ్బారెడ్డి



సుల్తానాబాద్ ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద సిఐ సుబ్బారెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ వాహనాల తనిఖీని నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మడెల్లయ్య స్వామి వారి జాతర మహోత్సవం
**ఉత్సవంలోపాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేట ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి):కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మడెల్లయ్య స్వామి వారి జాతర మహోత్సవంలో బుధవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు.అనంతరం రజక సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్,మానుక సత్యం,అజీమ్ పాషా, సదానందం, అవధూత శ్రీధర్, నాగండ్ల భూమేష్, లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్, రజక సంఘం నాయకులు మారుపాక లింబయ్య, లోకుర్తి శ్రీను, కొత్తకొండ దేవయ్య, మారుపాక హనోక్, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### సైబర్ నేరగల్ల మోసాల బారిన పడకుండా
# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు**
**సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ వారిగా సైబర్ వారియర్లకు ప్రత్యేక ఫోన్ నంబర్లు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి): సైబర్ నేరాల కట్టడికి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింపబడిన సిబ్బందికి ఫోన్లు మరియు సిమ్ కార్డులను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 13 మందిని నియమించడం జరిగిందని,సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ, ఎన్సిఆర్పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు.బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని,సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింపబడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని,కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

**పోలీస్ స్టేషన్ ల వారీగా సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్**

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్.= 8712657807.
తంగాలపల్లి పోలీస్ స్టేషన్.= 8712657810.
ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్.= 8712657803.
ముస్తాబద్ పోలీస్ స్టేషన్.= 8712657806.
ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్.= 8712657809.
గంభీరవుపేట్ పోలీస్ స్టేషన్.=8712657804.
వీర్నపల్లి పోలీస్ స్టేషన్.= 8712657811.
వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్.= 8712657808.
వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్.= 8712657812.
బోయినపల్లి పోలీస్ స్టేషన్.= 8712657801.
చందుర్తి పోలీస్ స్టేషన్.= 8712657802.
కొనరావుపేట్ పోలీస్ స్టేషన్.= 8712657805.
రుద్రాంగి పోలీస్ స్టేషన్.= 8712657813.

# వరకట్నపు హత్య కేసులో నిందుతునికి 7 సంవత్సరాల జైలు శిక్ష

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి): వరకట్నపు హత్య కేసులో నిందుతునికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 30,000/-రూపాయలు జరిమాన విధిస్తు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సేషన్ జడ్జ్ ఎన్.ప్రేమలత బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన ఎక్కల దేవయ్య కూతురు అయిన రేవతి అలియాస్ శిరీష 2017 సంవత్సరంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన కంటే నరేష్ ,తండ్రి దేవయ్య వయసు 30 సంవత్సరాలు,అనే వ్యక్తి కి ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి సమయంలో అత్తింటి వారి కోరిక మేరకు పది లక్షల 50 వేల రూపాయలతో పాటు 11 తులాల బంగారం మోటార్ సైకిల్ కొరకు 70 వేల రూపాయలు ఇతర లాంఛనాలు ఇచ్చి పెళ్లి చేయగా, ఒక సంవత్సరం వరకు శిరీష, నరేష్ కలసి ఉండగా వారికి ఒక ఆడపిల్ల జన్మించింది. కంటే నరేష్ తల్లిదండ్రులు, ఆడపడుచులు అదనపు కట్నం మరియు రెండు తులాల బంగారం, గొర్రెలు ఒక ప్లాట్ ఇవ్వాలని వేధింపులు గురి చేయగా రెండుసార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిపి కంటే నరేష్ మరియు వారి కుటుంబ సభ్యులకు నచ్చ చెప్పి నాలుగు లక్షల రూపాయలు,11 మేకలు అదనంగా ఇచ్చి, ప్లాట్ కూడా త్వరలో రిజిస్ట్రేషన్ నరేష్ పేరిట చేస్తానని చెప్పి 2021 మార్చి 19 న ఉదయం తిరిగి అతని గ్రామానికి తిరిగి వెళ్ళగా అదే రోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తన కూతురు ఉరి వేసుకొని చనిపోయిందని తెలువగా శిరీష తండ్రి దేవయ్య తన కూతురి భర్త అత్తా మామ ఆడపడుచులు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసి తన బిడ్డ మరణానికి కారణం ఐనరు అని కొనరావుపేట్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి అప్పటి డిఎస్పి చంద్రకాంత్ కంటే నరేష్ అతని తండ్రి తల్లి ఆడబిడ్డలను రిమాండ్ కి తరలించడం జరిగింది. అప్పటి కేసు విచారణ అధికారి అయిన డిఎస్పీ చంద్రకాంత్ కోర్టులో చార్జిషీట్ దాకాలు చేయగా అప్పటి కోర్టు మానిటరింగ్ ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ మోహన్, సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ నరేందర్,లతీఫ్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పిపి నర్సింగరావు కేసును వాదించగా కేసు పూర్వపరాలను పరిశీలించిన జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గారు నేరం రుజువు కావడంతో నిందితుడైన కంటె నరేష్ కు ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్షతోపాటు 30,000/- రూపాయలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# యువత గంజాయి బారిన పడవద్దు
**కోరుట్ల సీఐ సురేష్ బాబు**

కోరుట్ల ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి: యువత గంజాయి బారిన పడవద్దని కోరుట్ల సీఐ సురేష్ బాబు అన్నారు. బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల సీఐ B. సురేష్ బాబు మాట్లాడుతూ మహమ్మద్ షబ్బీర్, 42 హాజీపూర, కోరుట్ల కు చెందిన అనునతడు మంగళవారం రోజున తన ద్విచక్ర వాహనం TS-02-ED-0698 నెంబర్ గల బైక్ పైన నిజామాబాద్ కు వెళ్లి అక్కడ ఉస్మాన్ అను అతని వద్ద నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి దానిని కోరుట్ల మరియు పరిసర ప్రాంతాలలో గంజాయిని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి తన టూ వీలర్ బైక్ పై తీసుకొని వస్తుండగా కోరుట్ల ఎస్సై కె .శ్వేత మరియు వారి సిబ్బంది కోరుట్ల పట్టణ శివారులో గల వెటర్నరీ కాలేజీ ముందర వాహనాలు తనిఖీ చేయుచుండగా నిందితుడు వద్ద నుండి 210 గ్రాముల గంజాయితో పట్టుబడ్డ డ నీ i రోజు నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్టు తెలిపారు. ఈ విషయంగా కోరుట్ల సీఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడి వారి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఇలాంటి అమ్మకం దారులు ఎవరైనా ఉంటే వారి యొక్క వివరాలు పోలీసువారికి తెలియపరచాలని



అటువంటి సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతామని తెలిపారు. ఇలాంటి నిషేధిత గంజాయి మరియు ఇతర నిషేధిత మాదక ద్రవ్యాలను అమ్మిన, కొన్న, వినియోగించిన అలాంటి వారు కటినమైన చట్టాలతో శిక్షించబడతారని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ B. సురేష్ బాబు కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్ శ్వేత పోలీస్ సిబ్బంద పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి
**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి**

కోరుట్ల ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి: ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. రానున్న కొద్ది రోజులు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని ఆయన సూచించారు . జిల్లా కలెక్టర్ మరియు ఆదేశాల మేరకు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బుధవారం కోరుట్ల పట్టణం లోని న్యూ మున్సిపల్ ఆఫీస్, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్,కొత్త బస్టాండు, నంది చౌక్ నందు



నాలుగు చలివేంద్ర కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ప్రారంభించారు. సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వీటిని ఏర్పాటు చేయడం జరిగింది కావున పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు వీటిని వినియోగించుకోవాలని కోరారు అల్లమయ్య గుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ ఆర్ ఎస్ పాకెట్ల నిలువలను పరిశీలించి వాటిని ప్రజలు ఉపయోగించుకోవాలిఅని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాధురి,మున్సిపల్ మేనేజర్ హెచ్. రాకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.